ప్రజాశక్తి
గురువారం 29 మే 2025 5 అనంతపురం

అనంతపురం జెడ్పీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

ఎన్టీఆర్‌కు నివాళులు

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా జయంతి వేడుకలు
- ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహణ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా జరిగాయి. అన్ని ప్రాంతాల్లో టిడిపి శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు అందరూ మహానాడుకు తరలి వెళ్లడంతో ద్వితీయశ్రేణి నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలను నిర్వహిస్తుండంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతపురం కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఒ ఎ.మాలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబుతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రిగా, సినిమా నటుడిగా ఎన్టీఆర్ ప్రజలకు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అంటూ ఆయన సేవలందించారన్నారు. ముఖ్యమంత్రిగా ఎంతో మేధావిగా ఆలోచించి తాలూకాల నుంచి మండలాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో పూరిగుడిసెలు ఉండకూడదన్న ఉద్దేశంతో ఎన్టీఆర్ ఇళ్లు కట్టించారన్నారు. పేదలకు రూ.2కే కిలో బియ్యం ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడన్నారు. ఉమ్మడి జిల్లాకు హెచ్ఎల్‌సి జీవనాడి కాగా, హెచ్ఎన్ఎస్ఎస్‌ని మానస పుత్రికగా ఎన్టీఆర్ చేపట్టారన్నారు. తెలుగుజాతి ఉన్నంత కాలం ఎన్టీఆర్ సేవలు చిరస్థాయిగా ఉంటాయని తెలుగుదేశం నాయకులు తెలిపారు.

కలెక్టర్ కార్యాలయంలో ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న కలెక్టర్



నిరుపయోగంగా ట్రామా కేర్..!

ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పెనుకొండలో ట్రామా కేర్ భవనాన్ని మంజూరు చేసింది. భవనం పూర్తి అయినప్పటికీ అవసరమైన వైద్యులు, పరికరాలు మంజూరులో జాప్యం కారణంగా ఏళ్ల తరబడి భవనం వృథాగా ఉంది. ఫలితంగా జాతీయ రహదారి, పారిశ్రామికవాడ, రైల్వే ప్రమాదాల్లో గాయపడినవారిని బెంగళూరు, కర్నూల్, అనంతపురం తదితర ప్రాంతాలకు ఇక్కడి వైద్య సిబ్బంది రెఫర్ చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో వైద్యం అందక మార్గం మధ్యలోనే చాలా ప్రాణాలు వదులుతున్నారు.
జాతీయ రహదారిపై ప్రమాదాలు..

- జాతీయ రహదారిపై ప్రతిరోజూ ప్రమాదాలు
- వైద్యం అందక పలువురు మృత్యువాత
- క్షతగాత్రులను రెఫర్ చేయడం పరిపాటి..
- ఏళ్లు గడస్తున్నా ప్రారంభానికి నోచుకోని వైనం
- అత్యాధునిక అంబులెన్స్ ఉన్నా ఉపయోగించలేని పరిస్థితి
- పరికరాలు, నిపుణులు లేక నిరుపయోగం

ప్రజాశక్తి-పెనుకొండ

ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు తక్షణం చికిత్స అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 2008-09లో పెనుకొండలో రూ.65లక్షలతో ట్రామాకేర్ భవనాన్ని మంజూరు చేసింది. 2011 నాటికి భవనం పూర్తిఅయింది. అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 14 ఏళ్లుగా భవనం వృథాగా ఉంది. పూర్తయిన భవనంలో ఆరేషన్ థియేటర్,ఫార్మసీ, ఐసియు, పోలీసు అవుట్‌పోస్టు అన్ని గదులు కేటాయించారు. అయినా సిబ్బంది లేమి, ఇతర సమస్యలతో దీనిని ఇప్పటికీ వినియోగంలోకి తేలేదు.

జాతీయ రహదారిపై ప్రమాదాలు

ఉమ్మడి అనంతపురం ఎన్‌హెచ్-44 ప్రధాన జాతీయ రహదారి. నిత్యం వేలాది వాహనాలు ఈ రోడ్డుపై రాకపోకలు సాగిస్తుంటాయి. వాహనాలు రద్దీ ఎక్కువగా ఉండడంతో ఏదో ఒక చోట ప్రమాదాలూ జరుతున్నాయి. గడిచిన 6నెలల కాలంలో పెనుకొండ, సోమందేపల్లి,రొద్దం, గుట్టూరు ప్రాంతాల్లో 60 నుంచి 75 ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అందులో 10మంది చనిపోయారు. మరో 22 మంది తీవ్రంగా గాయపడి అవయవాలు పోగొట్టుకుని జీవిస్తున్నారు. 50 మంది సల్పగాయాలతో బయటపడ్డారు.

రెఫర్‌తోనే సరి..!

ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ప్రథమచికిత్స అనంతరం బెంగళూరు, కర్నూల్, అనంతపురం నగరాలకు స్థానిక వైద్యులు రెఫర్ చేయడం పరిపాటిగా మారింది. పెనుకొండ నుంచి బెంగళూరు వైపు 35 కిలోమీటర్ల దూరంలో కర్నాటక సరిహద్దు వరకు జాతీయ రహదారి, హిందూపురం, పెనుకొండ రైల్వే, పారిశ్రామికవాడలున్నాయి. పెనుకొండ వైద్యశాల పరిధిలో నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవిస్తుంటాయి. నెలకు 25 నుంచి 30 వరకు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులు వైద్యశాలకు వస్తుంటారు. కేవలం ప్రథమ చికిత్సకే ఆస్పత్రి పరిమితమైంది. గతంలో పెనుకొండ సమీపంలో రెండు రైలు ప్రమాదాలు, ఒక బస్సు ప్రమాదాలు జరిగాయి. రెండు రైలు ప్రమాదాల్లో 50 మందిపైగా, బస్సు ప్రమాదంలో 18 మంది మృతి చెందారు. వందలాది మంది తీవ్రంగా గాయపడిన ఘటనలు చోటు చేసుకున్నాయి.

ట్రామాకేర్‌సెంటర్

వినియోగంలో లేని అంబులెన్స్

ట్రామా కేర్‌కు రూ.30 లక్షలతో అత్యాధునిక అంబులెన్స్‌ను సైతం మంజూరు చేశారు. అంబులెన్స్‌కు ఫైలెట్‌ను నియమించకపోవడంతో ఆస్పత్రి ఆవరణంలో అది నిరుపయోగంగా ఉంది. ఆరేళ్ల క్రితం ఆవాహనాన్ని ప్రభుత్వానికి అప్పగించారు. అత్యాధునిక అంబులెన్స్ ఉన్నా అందుకు అవసరమైన నిపుణుడు లేకపోవడంతో దానిని ఉపయోగించలేని పరిస్థితి ఉంది.

పరికరాలు, నిపుణులు లేక నిరుపయోగం..

సకాలంలో కేంద్ర ప్రభుత్వ నుంచి ట్రామాకేర్ భవనానికి అవరసమైన సిబ్బంది, యంత్ర పరికరాలు మంజూరు కాలేదు. దీంతో భవనం నిరుపయోగంగా ఉంది. ట్రామాకేర్ లేకపోవడంతో తరచూ జరిగే ప్రమాదాలకు సంబంధించి సరైన వైద్యం సకాలంలో అందక క్షతగాత్రులు ప్రాణాలు కొల్పోవాల్సివస్తోంది. పెనుకొండ నుంచి కర్నూల్, అనంతపురం, బెంగళూరుకు తరలించే క్రమంలో మార్గం మధ్యలోనే క్షతగాత్రుల ప్రాణాలు గాల్లో కలసిపోతున్నాయి.

ఇలాంటి పరిస్థితుల్లో ట్రామా కేర్ అందుబాటులో ఉండిఉంటే క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్సలు అంది ఉండేవి.

స్టోర్ రూంగా ట్రామాకేర్ భవనం

ఏళ్లగడుస్తున్నా పాలకుల నిర్లక్ష్యం కారణంగా ట్రామాకేర్ ప్రారంభం కాలేదు. ప్రస్తుతం ప్రభుత్వాస్పత్రికి వచ్చే మందులను నిల్వ చేసుకునే స్టోర్ రూంగా భవనాన్ని ఉపయోగిస్తున్నారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన భవనం కేవలం మందులు నిల్వ చేసుకునేందుకు వాడు కోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులు సైతం ట్రామాకేర్ విషయంలో చొరవ చూపకపోవడం గమనార్హం.

మంత్రి సవిత స్పందించాలి

రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ప్రస్తుతం పెనుకొండ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్ర క్యాబినెట్‌లో ఆమె ఉన్న నేపథ్యంలో ట్రామాకేర్ సెంటర్ ప్రారంభంపై చొరవచూపాలి. ఇది అందుబాటులోకి వస్తే ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుంది. ఆదిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

బాబావలి, సిఐటియు నాయకులు, పెనుకొండ.

ఆరు విభాగాలకు ఎన్‌బికె అక్రిడిటేషన్

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలోని ఆరు విభాగాలకు ఎన్‌బిఎ అక్రిడిటేషన్ మూడు సంవత్సరాలకు వచ్చినందని ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి బుధవారం తెలిపారు. నేసషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ మూడేళ్ల కాలపరిమితితో అరువిభాగాలకు రావడం సంతోషంగా ఉందన్నారు. తాను అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలో బోధన, బోధనేతర సిబ్బంది, వైస్‌ఛాన్సలర్ హెచ్.సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఎస్.క్రిష్ణయ్య సహకారంతో ఇది సాధ్యం అయ్యిందన్నారు.రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో కళాశాలను మరింత బలోపేతం చేస్తూ అగ్రగామిగా నిలపాలన్నారు.

జెఎన్‌టియు బీఫార్మసీ ఫలితాలు విడుదల

అనంతపురం జెఎన్‌టియు విశ్వవిద్యాలయం పరిధిలో ఏప్రెల్, మే నెలలలో నిర్వహించిన బీఫార్మసీ ఫలితాలు విడుదల అయ్యాయి. నాలుగవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ, ఎమ్మెస్సీ మూడవ సెమిస్టర్ (ఆర్21) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య ఆదేశాలతో బుధవారం నాడు విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి.నాగ ప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య ఎపి.శివకుమార్, అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ ఎం.అంకారావు తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం జెఎన్‌టియు పరీక్షల వెబ్‌సైట్‌ను చూడాలన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

యోగాంధ్ర ర్యాలీ

ప్రజాశక్తి-యల్లనూరు

ఎంపిడిఒ వాసుదేవరరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని తేరు బజారు నుంచి జిల్లా ఉన్నత పాఠశాల వరకు యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఎంఎస్.రాజుపై అసత్య ఆరోపణలు తగదు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జిల్లా పరిషత్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని తొలగించాలని అడిగితే కులం పేరుతో దూషించారంటూ మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుపై వైఎస్‌ఆర్‌సిపి నేతలు అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గంగా ఉందని ఎమ్మార్పీఎస్ నాయకులు విమర్శించారు. బుధవారం నాడు అనంతపురం రోడ్లు, భవనాల శాఖ అతిథిగృహంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కెపి.నారాయణస్వామి, ఎస్సీ, ఎస్టీ ప్రజా సమాఖ్య వ్యవస్థాపకుడు మద్దెల చెరువుమల్లి, ఎపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, తదితరులు మాట్లాడారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ బోయ గిరిజమ్మను మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు కులం పేరుతో దూషించనపుడు క్షమాపణలు ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. కులాల మధ్య చిచ్చుపెట్టేలా వైసిపి నాయకులు వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు.

సబ్సిడీ వేరుశనగ ఇవ్వండి

ప్రజాశక్తి-యల్లనూరు

వర్షాలు సకాలంలో కురుస్తున్న నేపథ్యంలో ఖరీఫ సాగుకు సంబంధించి రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా వేరశనగ విత్తనాలను పంపిణీ చేయాలని రైతు సంఘం జిల్లా నాయకుడు రాజరామిరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. వారం రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నా ప్రభుత్వం సబ్సిడీ వేరుశనగ ఇవ్వకపోవడం సరికాదన్నారు. యల్లనూరు మండలంలో గడ్డం వారిపల్లి, కల్లూరు, వెంకటాంపల్లి, యల్లనూరు గ్రామాల్లో ఎర్రరేగడి భూములు ఉన్నాయని ఆ ప్రాంతంలోని రైతులకు వేరుశనగ విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రాజరామిరెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం

ప్రజాపోరు యాత్రలో సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కొనసాగుతోందని సిపిఎం నాయకులు విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు యాత్ర మూడో రోజై బుధవారం కొనసాగింది. నాయకులు పట్టణంలోని 27, 28, 29, 32, 31 వార్డుల్లోని అల్లీపీరాకాలనీ, ఈద్గామసీద్, భాగ్యనగర్, ధర్మవరం గేట్ రోడ్డు, ప్రశాంతి నగర్, షికారి కాలనీ, ఏకలవ్యనగర్, మస్తాన్‌పేట, ట్రావెల్స్ బంగ్లా, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని 24, 25, 26, 28, 29 సచివాలయాల్లో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ అల్లీపీరా కాలనీ ఆర్చి వద్ద నిరంతరం మోకాళ్ల లోతు నీరు నిలిచి ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జనావాసాలపై హై టెన్షన్ విద్యుత్ వైర్లు ఉండడం వల్ల ఎప్పుడు ఏమి జరుగుతుందోనని కాలనీవాసులు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. చాలా కాలనీల్లో పారిశుధ్యం లోపించి ప్రజలు దోమలు, రోగాల బారిన పడుతున్నారన్నారు. పలుచోట్ల కుక్కల బెడద ఎక్కువగా ఉందన్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందిం చి ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టే మహాధర్నాలో పట్టణ ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సాకే నాగరాజు, కసాపురం రమేష్, పట్టణ కమిటీ సభ్యులు షాషా, జ్యోతి, షాకీర్, శ్రీనాథ్, శాఖా కార్యదర్శులు సరస్వతి, లక్ష్మీ, ప్రభావతి, పద్మ, మారక్క, రాము, మంజునాథ్, రిక్షా బాషా, రారాజు, చరణ్, తిమ్మప్ప, ప్రభాస్ పాల్గొన్నారు.

కాలనీలో నిలిచిన నీళ్లలో గడ్డిమొక్కలు నాటుతున్న సిపిఎం నాయకులు

నీటి సరఫరా కార్మికుల సమస్యలు పరిష్కరించండి

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

శ్రీ సత్యసాయి తాగునీటి సరఫరా విభాగంలో పని చేస్తున్న కార్మికుల వేతనాలు, పిఎఫ్ ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పంపుహౌస్ వద్ద కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెకు సంబంధించిన బుక్‌లెట్స్‌ను విడుదల చేసి, సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఓబులు మాట్లాడుతూ సత్యసాయి నీటి సరఫరా విభాగంకు సంబంధించి సుమారు రూ.8కోట్లు మున్సిపాల్టీ బకాయిలు చెల్లించినందున ఆ సంస్థ నీటి సరఫరాను నిలిపేసిందన్నారు. వెంగళమ్మ చెరువు పంప్‌హౌస్ నుంచి 35 ఏళ్లుగా నీటి సరఫరా ఆగిపోయిందన్నారు. కార్మికులకు చెల్లించాల్సిన 4 నెలల వేతనాలు బకాయి ఉన్నాయన్నారు. 10 నెలల పిఎఫ్ చెల్లించలేదన్నారు. వేతనాలు రాక కార్మికులు కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. పుట్టపర్తి మున్సిపాల్టీ బకాయిలు పూర్తిగా చెల్లిస్తే కార్మికులకు కొంత ఉపశమనంగా ఉంటుందన్నారు. కార్మికులపై అధికారుల వేధింపులు, అక్రమ తొలగింపులు మానుకోవాలన్నారు. లేకుంటే కార్మికుల పక్షాన ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి నీటి సరఫరా అధ్యక్షుడు నరేష్, నాయకులు మధుసూదన్, చందు, బాలు, శివ ప్రసాద్, సిఐటియు జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, పైపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె బుక్‌లెట్స్‌ను ఆవిష్కరిస్తున్న ఓబులు

యోగాంధ్రపై 29, 30న పోటీలు

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

యోగాంధ్ర కార్యక్రమంపై నగరపాలక సంస్థ పరిధిలోని సచివాలయ స్థాయిలో యోగా ఛాంపియన్ పోటీలను ఈ నెల 29,30వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ బాలస్వామి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వయస్సుల వారీగా మూడు విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. జూనియర్ విభాగం 10 18 సంవత్సరాలు, యవ్వన విభాగం 19 నుంచి 35 సంవత్సరాలు, సీనియర్ విభాగం 35 సంవత్సరాలు పైబడిన వారికి యోగాంధ్ర పోటీలు ఉంటాయన్నారు. సచివాలయ స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి జూన్ 2 నుంచి 7వ తేదీ వరకు నగరపాలక సంస్థ స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. మున్సిపల్ స్థాయి విజేతలు జిల్లా స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి గల వారు వారి పరిధిలోని సచివాలయం అధికారులను సంప్రదించాలన్నారు.

30, 31న నీటి సరఫరాకు అంతరాయం

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తాగునీటి సరఫరా చేసే పెన్నఅహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ తాగునీటి పథకం ప్రధాన పైపులైను హంసపల్లి, జల్లిపల్లి టోల్ గేట్ వద్ద ఏర్పడిన లీకేజీ మరమ్మతుల దృష్ట్యా ఈ నెల 30, 31వ తేదీల్లో నగరానికి తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని కమిషనర్ బాలస్వామి తెలిపారు. 30వ తేదీ సాయంకాలం 31వ తేదీ ఉదయం నగరంలో నీటి సరఫరా ఉండదన్నారు.

వేరుశనగ సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ తనిఖీ

ప్రజాశక్తి-అనంతపురం

ఉప్పరపల్లి పంచాయతీ జస్వంత్ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను అనంతపురం మండల వ్యవసాయ అధికారి జె.శశికళ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వేరుశనగ బస్తా తూకం వేసి పరిశీలించారు. వేరుశనగ మొలక శాతాన్ని లెక్క కట్టి, సెల్లింగ్ శాతాన్ని పరిశీలించారు. అనంతరం ఆకుతోటపల్లి గ్రామ రైతుసేవా కేంద్రంలో వేరుశనగ కాయలను పరిశీలించారు. కాయల నాణ్యతపై రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో జస్వంత్ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఇన్‌ఛార్జి, వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి, సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ మేనేజర్ రమణ, వ్యవసాయ విస్తరణ అధికారి మురళీకృష్ణ, గ్రామ ఉద్యాన సహాయకురాలు పావని పాల్గొన్నారు.

భూ సేకరణను వేగవంతం చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రగతి పనులకు భూ సేకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ సెక్టార్, రీసర్వే, తదితర అంశాలపై ఆర్డీవోలు, తహశీల్దార్లు, నియోజకవర్గ, మండల సర్వేయర్లతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రగతి పనులకు ప్రాధాన్యత ప్రకారం భూకేటాయింపు, భూ సేకరణ చేయాలన్నారు. ఎనర్జీ శాఖ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులు, రెనెవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ త్వరితగతిన చేపట్టాలన్నారు. పలు భవనాల నిర్మాణం కోసం భూబదలాయింపు వేగంగా పూర్తి చేయాలన్నారు. రీసర్వేకి సంబంధించి మండల సర్వేయర్, విలేజ్ సర్వేయర్లను పూర్తిగా ఉపయోగించుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను సంబంధిత మండల తహశీల్దారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ ఎ.మలోల, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్‌లు యుగేశ్వరి దేవి, రియాజుద్దీన్, పిజిఆర్ఎస్ తహశీల్దార్ వాణిశ్రీ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫిరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

గూగూడు కుళ్లాయిస్వామి సేవలో తెలంగాణ హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి-నార్పల

మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన గూగూడు కుళ్లాయిస్వామి, ఆంజనేయస్వామి ఆలయాలను బుధవారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నారాయణనాయక్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ముందుగా న్యాయమూర్తికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జడ్జి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల చరిత్రను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జడ్జి ఆలయ పరిసరాలను పరిశీలించారు.

ప్రత్యేక పూజలు చేస్తున్న తెలంగాణ హైకోర్టు జడ్జి

ఉపాధి హామీ సిబ్బంది సమావేశం

యల్లనూరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వాసుదేవరరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఉపాధి పనుల్లో కూలీల హాజరు నమోదులో ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఒకే ఫొటో పలు మార్లు షట్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇందులో నీర్జాంపల్లి గ్రామంలో 5 వర్క్ ఐడి లకు 1400మంది కూలీలు పనులకు వచ్చినట్లు హాజరు వేయడం, తిరుమలాపురం గ్రామంలో మూడు ఐడిలకు ఒకే వ్యక్తితో ఫొటో పలు మార్లు షట్ చేసినట్లు ఎంపిడిఓ గుర్తించారు. మరోసారి ఇలా చేస్తే చర్యలు తప్పవని ఫీల్డ్ అసిస్టెంట్లను ఎంపిడిఓ హెచ్చరించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

కార్పొరేట్ విద్యాసంస్థల దందాను అరికట్టాలి

ప్రజాశక్తి-అనంతపురం

డిఇఒ ప్రసాద్‌బాబుకు ఫిర్యాదు చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

జిల్లా వ్యాప్తంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం డిఇఒ ప్రసాద్‌బాబుకి వైఎస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కార్పొరేట్ శక్తులకు విద్యావ్యవస్థను తాకట్టు పెట్టేలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ముందస్తు అడ్మిషన్లు, సెలవు రోజుల్లో తరగతుల నిర్వహణ, అధిక ఫీజులు, అనుమతులు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిచో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గంగశివుడు, నగర కార్యదర్శులు ఫయాజ్, రఫీ, అంజి, కార్తీక్ మహమ్మద్‌గౌస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు 'వాల్మీకి మహర్షి' ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

విద్యార్థిని బిక్కి భవ్యశరణ్యకు పురస్కారం అందజేస్తున్న నిర్వాహకులు

పట్టణంలోని జ్యోతిర్మయి కళాశాలలో బుధవారం వాల్మీకి సంఘం గౌరవాధ్యక్షులు ముద్దినాయనిపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో వాల్మీకి విద్యార్థులకు వాల్మీకి మహర్షి ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేశారు. పదో తరగతి, ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన వాల్మీకి విద్యార్థులకు వాల్మీకిమహర్షి పురస్కారం అందజేశారు. అందులో భాగంగా కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన కానిస్టేబుల్ బిక్కి రాము కూతురు బిక్కి భవ్యశరణ్య పదో తరగతిలో 578 మార్కులు సాధించగా వాల్మీకి పురస్కారం అందజేశారు. జ్యోతిర్మయి కళాశాల కరస్పాండెంట్ రాము మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని కోరారు. వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకొని వాల్మీకులు అన్ని రంగాలలో రాణించాలన్నారు. పదో తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో గులిగానప్ప, వీరభద్ర, లెక్చరర్ బాపూజీ, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంలో ప్రారంభించిన నియోటెల్ 3వ బ్రాంచ్, అధినేత సుధాకర్‌రెడ్డి

నియోటెల్ మూడో బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

నగరంలోని సుభాష్ రోడ్డులో నామా రెసిడెన్సీ ఎదురుగా నియో టెల్ మూడో బ్రాంచ్‌ను మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. నియో టెల్ అధినేత సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ప్రజలు తమను ఆదరిస్తున్నారని తెలిపారు. నియోటెల్ నాణ్యత, నమ్మకానికి మారు పేరుగా నిలిచిందని, అందరి ఆదరాభిమానాలతో నగరంలో మూడో బ్రాంచ్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా రూ. 150, రూ. 200, రూ. 1,000కు స్పీకర్లు ఇచ్చిన్నట్లు తెలిపారు. అలాగే ప్రారంభోత్సవం సందర్భంగా మంగళ, బుధవారాల్లో పలు రకాల ఆఫర్లు అందిస్తున్నట్లు తెలిపారు.

జగన్‌ను కలిసిన సాంబశివారెడ్డి

ప్రజాశక్తి-శింగనమల

తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ అధినేత జగన్‌ను ఆ పార్టీ ఎన్ఆర్ఐ వింగ్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సాంబ ఎన్ఆర్ఐ గ్లోబల్ కనెక్ట్ పర్యటన వివరాలను జగన్‌కు వివరించారు. ఆ పర్యటనను విజయవంతంగా ముగించడంలో సహకరించిన ప్రతి ఒక్క ఎన్ఆర్ఐకి సాంబ ధన్యవాదాలు తెలిపారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

ప్రజాశక్తి-గుంతకల్లు

పాత్రికేయులతో మాట్లాడుతున్న జగదీష్

పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమించి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ డిమాండ్ చేశారు. సిపిఐ నాయకుల బృందం బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. జగదీష్ మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రిలో కేవలం 50 పడకలు ఉపయోగిస్తున్నారని, గతంలో ఓపి 800 వరకూ ఉండగా ప్రస్తుతం 400కు పడిపోయిందన్నారు. అందుకు ఆసుపత్రిలో అవసరమైన వైద్యులు, నర్సులు, మందులు లేకపోవడమే కారణం అన్నారు. ఒకే మంచంపై ఇద్దరు రోగులకు చికిత్స చేయడం బాధాకరమన్నారు. కరోనా విస్తరిస్తున్న నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు ఆసుపత్రిలో అవసరమైన వైద్యులు, నర్సులను నియమించాలని, మందులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు గోవిందు, వీరభద్రస్వామి, మహేష్, గోపీనాథ్, మహమ్మద్‌గౌస్, రాము, రామాంజనేయులు, ప్రసాద్, నూర్, నాగేంద్ర ఉన్నారు.

మందులతో కుష్టు వ్యాధి నివారణ సాధ్యం

ప్రజాశక్తి-అనంతపురం

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ అనుపమ జేమ్స్

కుష్టు వ్యాధి అతి సాధారణమైందని, ఈ వ్యాధి ఏ దశలో ఉన్నా మందులు వాడితే నయమవుతుందని కుష్టు వ్యాధి విభాగం అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ తెలిపారు. నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో బుధవారం డాక్టర్ అనుపమ జేమ్స్ అధ్యక్షతన జిల్లాలోని డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్లకు నెల వారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనుపమ జేమ్స్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పిహెచ్‌సిల పరిధిలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. కుష్టు వ్యాధిని తొలిదశలోనే గుర్తించడం వల్ల అంగవైకల్యం నుంచి రక్షించవచ్చన్నారు. కుష్టు వ్యాధిపై ప్రజల్లో ఉన్న అనుమానాలు, అపోహలను అవగాహనా కార్యక్రమాలు ద్వారా తొలగించాలని ఆదేశించారు. వ్యాధి ఏ దశలో ఉన్నా 6 లేదా 12 నెలలు బహుళ ఔషధ చికిత్సతో నయమవుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు ఉచితంగా లభిస్తాయని తెలిపారు. కుష్టు వ్యాధి వల్ల స్పర్శ కోల్పోయి అంగవైకల్యం ఏర్పడిన వారు జిల్లా కుష్టు వ్యాధి అధికారి సంతకంతో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటే నెలకు రూ. 5 వేల పింఛను పొందవచ్చన్నారు. అలాంటి వ్యక్తులను గుర్తించి వారికి సహకరించాలని సిబ్బందికి సూచించారు. అలాగే అంగవైకల్యం ఉన్న వారికి శాస్త్ర చికిత్స ద్వారా నయం చేస్తామని తెలిపారు. సమావేశంలో డాక్టర్ శివారెడ్డి, పారామెడికల్ అధికారి నాగన్న, హెచ్ఇఒ సత్యనారాయణ, పిటి రాముడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి, ఎన్నికల హామీలు మరిచిన కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి-అనంతపురం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్

సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి, ఎన్నికల హామీలను విస్మరించి ప్రత్యేక హెలికాప్టర్లలో టూర్లు తిరుగుతున్నారని వైసిపి రాష్ట్ర కార్యదర్శి, జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. నగరంలోని ఆ పార్టీ జిల్లా కార్యా లయంలో బుధవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మీసాల రంగన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, సీనియర్ నాయకులు పుల్లయ్య మీడియా సమావేశం నిర్వహించారు. రమేష్ గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైసిపి శ్రేణులపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తుందని ధ్వజమెత్తారు. సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రులు కేవలం డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేష్ ప్రధాని మోడీతో కాఫీ తాగి రావడానికి, విందు చేయడానికే స్పెషల్ ఫ్లైట్‌లో ఢిల్లీ వెళ్తున్నారని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ బిజెపి జెండా, అజెండా మోస్తున్నారని దుయ్యపట్టారు. పర్యటనల పేరుతో కేరళ, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారన్నారు. ప్రధాని మోడీ రాష్ట్ర పర్యటనల వల్ల ఎపికి ఒరిగిందేమీ లేదన్నారు. మహానాడులో ఏ ఒక్క ఎమ్మెల్యే గానీ, మంత్రి గానీ, టీడీపీ నాయకులు గానీ అభివృద్ధి గురించి మాట్లాడలేదన్నారు. కేవలం వైసిపిపై విష ప్రచారం చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

వైసిపిపై బుచ్చి దుష్ప్రచారం

వైసిపి హయాంలో దేవాలయాల్లో హుండీలు దోచారని, కమిటీలు నియమించలేదని మహానాడులో టిడిపి బ్రాహ్మణ నేత బుచ్చి రామ్‌ప్రసాద్ అబద్ధాలు చెప్పారని మాజీ దేవాదాయ, ధర్మదాయ శాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం నేటికీ దేవాదాయ కమిటీలు, ఆగమ సలహా మండళ్లను నియమించలేదన్నారు. ఆగమ సలహా మండళ్లను నియమిస్తే వాటి సూచనతో దేవాలయాల అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. ఏడాది కావస్తున్నా బ్రాహ్మణులకు ఎలాంటి నియామకాలు చేపట్టలేదని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు.

విద్యార్థులకు యోగాపై అవగాహన

ప్రజాశక్తి-పామిడి

ప్రతి విద్యార్థి యోగా, ధ్యానం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమాదేవి సూచించారు. పామిడి శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను బుధవారం ఆమె పరిశీలించారు. సహజ యోగా, ధ్యానంపై ప్రయోగాత్మకంగా తెలిపారు. చిన్ననాటి నుంచే యోగా భ్యాసం చేయడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. చిన్నతనం నుంచే గ్రంథాల యాలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. విజ్ఞానం, మానసిక వికాసం పెంపొందించడంతో పాటు వినోదం పంచేందుకు శిబిరాలు దోహదపడతాయన్నారు. అలాగే యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీసరస్వతీ విద్యా మందిరంలో ఎంపీడీవో తేజోష్ణ, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి సహకారంతో యోగా శిక్షకులు సంధ్య, రేవతి ఆధ్వర్యంలో ప్రజల చేత యోగాసనాలు వేయించారు. రోజూ ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ యోగా తరగతులు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారి గోపాల్, గ్రంథాలయ అధికారి వెంకటలక్ష్మి, ఎంపీడీవో, తహశీల్దార్, పంచాయతీ, సచివాలయాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో విజన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-యాడికి

మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలల్లో ప్రవేశానికి నిర్వహించిన పరీక్షల్లో స్థానిక విజన్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. నాల్గో తరగతికి చెందిన ఎస్.ఇషానారెడ్డి-91, డి.సిరింతాజ్-91 మార్కులతో రాష్ట్ర స్థాయి 11, 12 ర్యాంకులు సాధించారు. వి.తేజశ్విని-88, పి.హరిని-86, వి.దేవేష్‌కుమార్-85, కె.కేదార్‌నాథ్-85, వి.యోగేష్‌లక్కీ-84, సి.తేజప్రతాప్-82 మార్కులు సాధించారు. విద్యార్థులు సాధించిన విజయం పట్ల కరస్పాండెంట్ విశ్వనాథ్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

'చేనేతలకు ఉచిత విద్యుత్'పై చంద్రబాబుకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-అనంతపురం

చేనేత కార్మికుల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం అని ఎపి పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు తెలిపారు. కడపలో జరుగుతున్న టిడిపి మహానాడు ప్రతినిధుల సభలో పోతుల లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేతలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకు ఆయన సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు చేనేతల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మనమిత్ర వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను అందించే ఆలోచన, ఆచరణ మంత్రి లోకేష్‌కే దక్కుతుందన్నారు. సామాన్య కార్యకర్తకు అందలం టీడీపీతోనే సాధ్యం అన్నారు.

కడపలో మహానాడు వేదికపై మాట్లాడుతున్న పోతులలక్ష్మీనరసింహులు

పని ప్రదేశంలో 'ఉపాధి' కూలీలతో మాట్లాడుతున్న ఎపిడి పుల్లారెడ్డి

'ఉపాధి' పనుల పరిశీలన

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలోని తక్కళ్లపల్లి, గూడూరు, తదితర గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఎపిడి పుల్లారెడ్డి పరిశీలించారు. ఎపిడి పని దినాలు, కూలి, వసతులు, తదితర అంశాలపై కూలీలను అడిగి తెలుసుకున్నారు. కూలీలు ఎండ వేడిమికి గురికాకుండా ఉదయమే త్వరగా పనులకు వచ్చి సకాలంలో పూర్తి చేసుకోవాలని వెళ్లాలని సూచించారు. ఎపిడి వెంట ఎపిఒ నరేంద్ర, టెక్నికల్ అసిస్టెంట్ రామంజి, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రిక, కూలీలు ఉన్నారు.

పిహెచ్‌సి తనిఖీ

యాడికి : స్థానిక పిహెచ్‌సిని బుధవారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీని వాసులు సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జ్వరంతో వచ్చిన ప్రతి ఒక్కరికీ మలేరియా, డెంగీ, టైఫాయిడ్, చికున్‌గునియా, కామెర్ల పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం సచివాలయం-3కి వెళ్లి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, గర్భిణులకు వైద్య పరీక్షలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు కాన్పులకు 108 ద్వారానే వెళ్లాలని సూచిం చారు. రక్తం తక్కువగా ఉంటే వైద్య పరీక్షలు చేయించుకుని ఐరన్, సుక్రోజ్ ఇంజెక్షన్లు వేయించుకోవాలని తెలిపారు. ఆయన వెంట వైద్యాధికారి పరమేశ్వర్, ఎఎన్ఎం మరియమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ శిరీష, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

ప్రజల దాహార్తి తీర్చిన రమేష్ నాయుడు

యాడికి : మండలంలోని చింతలాయపల్లె గ్రామంలో వారం రోజుల క్రితం తాగునీటి మోటారు పాడవడంతో ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకొన్న వైసిపి మండల సీనియర్ నాయకులు బొంబాయి రమేష్ నాయుడు బుధవారం ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేస గ్రామస్తుల దాహార్తి తీర్చారు. దీంతో ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా కిడ్స్ సమ్మర్ బైబిల్ క్యాంప్

ప్రజాశక్తి-రాయదుర్గం

కెఎస్‌సిసి మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్‌గాంధీ కాలనీలో ఉన్న కింగ్ ఆఫ్ షాలేమ్ క్రైస్ట్ చర్చిలో రెండు రోజులుగా నిర్వహించిన కిడ్స్ సమ్మర్ బైబిల్ క్యాంప్ బుధవారం ఘనంగా ముగిసింది. స్థానిక చర్చి పాస్టర్ జె.కిరణ్‌కుమార్, ది ఇవాంజెలికల్ ఫెలోషిప్ మెంటార్స్ పాస్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డి, వారి బందం పిల్లలకు బైబిల్ పాఠాలు, పాటలు, బైబిల్ గేమ్స్, జనరల్ గేమ్స్, దేశభక్తి, నైతిక విలువలు, క్రమశిక్షణ గురించి నేర్పించారు. శిబిరానికి దాదాపు వందమంది పిల్లలు హాజరయ్యారు. వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. రాజీవ్ గాంధీ కాలనీలో క్యాంపునకు హాజరైన పిల్లల చేత క్రీస్తు ప్రేమ సందేశ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సండే స్కూల్ టీచర్స్ రేణుకమ్మ రూతు, నాగవేణి, అనిత, చర్చి అభివృద్ధి మండలి సభ్యులు రామంజి, చిన్నబాబు, రాజశేఖర్, మురళి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంతో రైతు మృతి

ప్రజాశక్తి-నార్పల

వెంకటప్రసాద్(ఫైల్‌ఫొటో)

విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని కర్ణపుడికి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలు.. కర్ణపుడికి గ్రామంలో నివాసం ఉండే రైతు వెంకటప్రసాద్(54) తనకున్న 15 ఎకరాల పొలంలో అరటి పంట సాగు చేశాడు. రోజూ తరహాలోనే బుధవారం ఉదయం 8 గంటల సమయంలో పంటకు నీరు పెట్టేందుకు తోటకు వెళ్లాడు. స్విచ్ వేయగా మోటార్ ఆన్ కాకపోవడంతో పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించగా ఫీజు పోయిందని గుర్తించాడు. ట్రాన్స్‌ఫార్మర్‌లో ఫీజు తగిలించడానికి వెళ్లగా ఒక్కసారిగా విద్యుత్ సరఫరా జరిగి షాక్‌కు గురై కుప్పకూలి పడిపోయాడు. గమనించి స్థానికులు, బంధువులు హుటాహుటిన అతడిని నార్పల ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందారని తెలిపారు. దీంతో మృతదేహాన్ని అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రైతు భార్య రమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అతడికి భార్య, ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే ఎంపీపీ నాగేశ్వరరావు రైతు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గుత్తిలో చోరీ

గుత్తి : పట్టణంలోని జెండాగేరిలో నివాసం ఉండే మహబూబ్‌బాషా ఇంట్లో చోరీ జరిగింది. ఆయన కుటుంబ సభ్యులతో కలిసి పది రోజుల క్రితం హైదరా బాద్ వెళ్లారు. ఇది పసిగట్టిన గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి బీరువా బద్దలు కొట్టి అందులోని 3 తులాల బంగారు ఆభరణాలు, రూ. 30 వేలు నగదు దోచుకెళ్లారు. బుధవారం మహబూబ్ బాషా ఇంటికి వచ్చి చూడగా ఇంట్లోని, బీరువాలోని వస్తువులు, గదుల్లో ఉన్న వస్తువులు చెల్లాచెదురుగా ఉండటాన్ని చూసి చోరీ జరిగినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

మట్కా బీటర్ల అరెస్టు

పెద్దవడుగూరు : పెద్దవడుగూరులోని చేనేత కాలనీ సమీపంలో బుధవారం మట్కా చీటీలు రాస్తున్న రాము, అవినాష్‌లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. మట్కా చీటీలు రాస్తున్నట్లు తెలియడంతో దాడులు చేసి వారిద్దరినీ అరెస్టు చేసి వారి నుంచి చీటీలు, రూ. 16,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

యువతి కనిపించలేదని ఫిర్యాదు

బెళుగుప్ప : మండలంలోని అనిమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చామంతి జ్యోతి గత మంగళవారం నుంచి కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఇంటి నుంచి వెళ్లిన జ్యోతి తిరిగి రాలేదు. దీంతో తల్లిదండ్రులు బంధువులు, తెలిసిన చోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో చామంతి జ్యోతి మామ అయిన కిష్టప్ప బుధవారం బెళుగుప్ప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడతామని ఎస్ఐ శివ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

బెళుగుప్ప మండలంలోని శిర్పి గ్రామానికి చెందిన మంగలి మహేష్ ఈ నెల 20వ తేదీ నుంచి కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు అందింది. మహేష్ 20వ తేదీ ఉదయం 7 గంటల సమయంలో క్రాప్ లోన్ రెన్యువల్ నిమిత్తం కళ్యాణదుర్గం పట్టణంలోని ఆంధ్ర బ్యాంకుకు వెళ్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. ఆ రోజు నుంచి తిరిగి ఇంటికి తిరిగి రాలేదు. చుట్టుపక్కల గ్రామాలు, బంధువుల ఇళ్లలో విచారించినా ఆచూకీ తెలియలేదు. దీంతో అతడి భార్య రూపా బుధవారం బెళుగుప్ప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడతామని హెడ్ కానిస్టేబుల్ బాల నరసింహులు తెలిపారు.

బాల్య వివాహాలు వద్దు.. చదువే ముద్దు..

ప్రజాశక్తి-రాయదుర్గం

బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

బాల్యంలో చదువు వదిలేసి ఆడపిల్లలకు పెళ్లి చేయడం అనాగరికం అని ఆరోగ్య విద్య బోధకులు కెంచె లక్ష్మీనారాయణ తెలిపారు. గుమ్మగట్టలో బుధవారం కిశోర్ బాలికలు, తల్లులకు బాల్య వివాహ నిరోధక చట్టం, లింగ నిర్ధారణ నిషేధ చట్టం, భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నాగరికత లేని రోజుల్లో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను గుర్తించి ప్రభుత్వం వాటిని నిషేధించిందన్నారు. ప్రతి తల్లిదండ్రులు చట్టాన్ని గౌరవించి ఆడపిల్లలకు చిన్న వయసులో వివాహం చేయడం ఆపాలని, చదివించాలని కోరారు. బాల్య వివాహం చేస్తే జైలు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి సందేశ్, సామాజిక ఆరోగ్య అధికారి మురళి, ఆరోగ్య పర్యవేక్షకులు బయ్యమ్మ, ఎఎన్ఎం సువర్ణ పాల్గొన్నారు.

పిల్లలకు ఆటల పోటీలు

చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు

గుత్తి : పట్టణంలోని జెడ్.వీరారెడ్డి కాలనీలో బుధవారం గుత్తి కోట చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పిల్లలకు ఆటల, పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా చిన్నారులకు పరుగు పందెం, తాడు లాగడం, చెంచా నిమ్మకాయ, ఒంటి కాలు పరుగు పందెం పోటీలు నిర్వహించారు. అశోక్ కుమార్, ప్రశాంత్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. సిపిఎం మండల కార్యదర్శి వి.నిర్మల విజేతల పేర్లు ప్రకటించారు. ఈ పోటీలు వారం రోజుల పాటు నిర్వహిస్తామని తెలిపారు.

లైసెన్స్, హెల్మెట్, ఆర్‌సి తప్పనిసరి

ప్రజాశక్తి-శింగనమల

ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్, లైసెన్సు, ఆర్‌సి తప్పనిసరిగా ధరించాలని సిఐ కౌలుట్లయ్య అవగాహన కల్పించారు. మండలంలోని నాయనపల్లి క్రాసింగ్ వద్ద బుధవారం పోలీసులు వాహనాల తనిఖీలు చేశారు. సిఐ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్, లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరికి మించి ప్రయాణం చేయ రాదన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. ఆటోల్లో అధికలోడు తీసుకెళ్తే కేసు నమోదు చేస్తామన్నారు. లైసెన్స్ లేకుండా బండి నడిపితే జరిమానా విధిస్తామన్నారు. గ్రామాల్లో పేకాట, మట్కా, కోడిపందెం, తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎఎస్ఐ చిదంబరయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న సిఐ కౌలుట్లయ్య

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-అనంతపురం

తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి కార్యక్రమాన్ని బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, టిడిపి కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఎన్టీఆర్ చిత్రపటానికి ప్రిన్సిపల్ పద్మశ్రీ, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుజాతి వికాసం, చిత్రకళారంగం అభివృద్ధికి ఎన్టీఆర్ చేసిన సేవలను ప్రిన్సిపల్ కొనియాడారు. కార్యక్రమంలో జిసిటిఎ జిల్లా అధ్యక్షులు శ్రీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నార్పల : స్థానిక ఎంపిడిఒ, పంచాయతీ కార్యాలయాల్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ శైలజరాణి, పంచాయతీ కార్యదర్శి శ్యామల, ఎపిఒలు ఎర్రమ్మ, రమేష్, రామారావు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నూర్ మహమ్మద్, రవీందర్‌నాథ్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, మోహన్, అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. మండలంలోని వెంకటాంపల్లిలో టిడిపి నాయకులు వెంకటేశ్వరనాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఉరవకొండలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధికారులు, ఉద్యోగులు

బొమ్మనహాల్ : స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ మునివేలు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఎంపీడీవో విజయభాస్కర్ మాట్లాడుతూ తెలుగువారి అభిమాన నాయకుడు, పేదల పక్షపాతి ఎన్టీఆర్ అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నబిరసూల్, ఎంపీడీవో, తహశీల్దార్ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

యాడికి : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ క్రిష్టప్ప, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ రాజకుమార్, వీఆర్వోలు దామోదర్ నాయుడు, అనిల్, శ్రవణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలోని ఎన్టీఆర్ కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ధనార్జన, లోకేష్, తిప్పేస్వామి, రామాంజనేయులు, శివ, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఈఈ రవిప్రకాష్‌నాయుడు, మేనేజర్ కిషోర్, ఏఈ నరసింహులు, ప్రతాప్, అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

బెళుగుప్ప : టిడిపి ఆధ్వర్యంలో స్థానిక టి సర్కిల్ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో అధికారులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు గోపీచంద్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

ఉరవకొండ : ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లో ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వజ్రకరూరు తహశీల్దార్ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్ కుమార్, మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బెంజిమెన్, కుమార్, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కొండన్న ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రవిచంద్ర, ఆజాద్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

పట్టణంలోని కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ అందించిన విశిష్ట సేవలను అధ్యాపకులు కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కోదండరాములు, నారాయణ, లైబ్రేరియన్ వెంకటేష్, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్, రికార్డ్ అసిస్టెంట్ అస్లాం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

రాయదుర్గంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

యల్లనూరు : ఎన్టీఆర్ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. తహశీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాల యాల్లో ఎంపిడిఒ వాసుదేవరరెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నారాయణమ్మ తదితరులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ప్రకాష్‌రెడ్డి రామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది రామచంద్ర పాల్గొన్నారు.

అనంతపురం : ఆర్ట్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ పద్మశ్రీ, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిసిటిఎ జిల్లా అధ్యక్షులు శ్రీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జెఎన్‌టియులో జరిగిన కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ హెచ్.సుదర్శనరావు తదితరులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, ఓఎస్‌డి టు వీసీ ఆచార్య ఎం.దేవన్న పాల్గొన్నారు. ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.వసుంధర ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.

ANANTAPURAMU MUNICIPAL CORPORATION

e-Procurement-Tender Notice

1	Tender Notice No	128 to 134/General Funds/SAC/2025-26/TO
2	Scope of Work	Providing of CC Roads and providing Toilet blocks in various places in Anantapuramu Municipal Corporation
3	No. of Work	7 Nos
4	Estimate cost	Rs. 1.30 to 15.60 Lakhs

Note: The details of tender may be seen on e-procurement market Place available @ https://tendereprocurement. Gov.in

Sd/-Commissioner
Municipal Corporation,
Anantapuramu